




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 253


పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024


## జన్మభూమి కమిటీలు గంజాయి మొక్క.. సచివాలయాలు తులసి మొక్క

- వలంటీర్లకు వందనం సభలో సీఎం జగన్






**(ఫిరంగిపురం,) గుంటూరు జిల్లా,కలంకౌంటర్ :** 'లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, సేవలను ప్రజల గడపకు పక్కాగా అందిస్తున్న వలటీర్లకు మీ అన్న సెల్యూట్.. ప్రజలకు సేవ చేస్తున్న యువ సైన్యమే మన వలంటీర్ల వ్యవస్థ. మన ప్రభుత్వంలో నిర్మించిన ఈ వ్యవస్థ ద్వారా వివక్షలకు తావు లేకుండా ప్రతీ పేదవాడికి పథకాలు అందిస్తున్నాం. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందడంలో వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్నారు. మీరు వలంటీర్లు కాదు సేవా హృదయాలు. రాబోయే రోజుల్లో వలంటీర్లు భావి లీడర్లు అవుతారు. ఈ సేవా సైనికులు గత 55 నెలలుగా పేదలకు సేవ చేశారు. మన పథకాలకు వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు. ఇప్పుడు పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా'.. అని సీఎం జగన్ అన్నారు. ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 రోజుల పాటు జరిగే ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో గురువారం నాడు లాంఛనంగా ప్రారంభించి స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. 875 మంది వాలంటీర్లకు సేవావజ్రా అవార్డులు. 4,150 మంది సేవారత్న అవార్డులతో గౌరవం. 2,50,439 మందికి సేవామిత్ర అవార్డులతో సన్మానం. 2,55,464 మంది వాలంటీర్లకు అభివందనలతో నగదు బహుమతి. లంచాలు, వివక్ష వ్యవస్థను వాలంటీర్ల బద్దలు కొట్టారు. మీ నిజాయితీని గుర్తిస్తూ నాలుగేళ్లుగా బహుమతులు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు.

**2.60 లక్షల వలంటీర్లు నా సైన్యం - సీఎం జగన్..** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.60 లక్షల మంది వలంటీర్లు పేదలకు మంచి చేయడంలో ముందుండి నా సైన్యంగా నిలుస్తున్నారని సీఎం జగన్ కొనియాడారు. చంద్రబాబు మేనిఫెస్టో హైదరాబాద్ లో పుడితే మన మేనిఫెస్టో ప్రజల కష్టాలను చూస్తూ సాగిన పాదయాత్రలో రూపుదిద్దుకుందన్నారు. రైతులు మొదలు అవ్వాతాతల, అక్కాచెల్లెమ్మలకు వలంటీర్ల వ్యవస్థ తోడుగా నిలుస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని ఆ పెన్షన్లకు కూడా జన్మభూమి కమిటీ అనుమతి తీసుకోవాల్సి వచ్చేదంటూ సీఎం జగన్ విమర్శించారు. గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ దేశంలోనే ఎక్కడా లేదన్నారు. ప్రజల కష్టాలను చూసి పుట్టిందే మన పార్టీ మేనిఫెస్టో అని ఆ మేనిఫెస్టోను 99 శాతం అమలు చేస్తున్నా, ప్రజలకు మంచి చేస్తున్నా ప్రతి పక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు.

**జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలు.. సచివాలయాలు తులసి మొక్కలు - సీఎం జగన్..** గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలకు ప్రస్తుత సచివాలయ వ్యవస్థ మధ్య కొండంత తేడా ఉందన్నారు. జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలైతే.. సచివాలయాలు మొక్కలు అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపో?యారని మనందరి ప్రభుత్వంలో పేదలకు సేవ చేయడానికి, మంచి చేయడానికే వ్యవస్థలు పుట్టాయన్నారు. మన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆస్పత్రులు మారాయని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టి ఆరోగ్య భద్రతను కల్పించామని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ఇవ్వాల్సివచ్చేదని, ఇప్పుడు ప్రజలకు తమకు రావాల్సిన సంక్షేమం, సేవలను హక్కుగా, గౌరవంగా పొందుతున్నారన్నారు. గతంలో ప్రతీ పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటే మన ప్రభుత్వం ప్రతి సేవను ప్రజల గడప వద్దకే తీసుకెళుతున్నామని, ఈ ఘనత మన వలంటీర్లకు దక్కుతుందన్నారు.

**చంద్రబాబు హామీల ఖర్చు 1.26 లక్షల కోట్లు - సీఎం జగన్..** పొత్తులు, కుట్రలతో రాజకీయాలు చేసే చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికే సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు వేరే రాష్ట్రాల్లోని హామీలను కిచిడీ చేసి మేనిఫెస్టో అంటున్నారన్నారు. చంద్రబాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర ఎలాగో లేదు. ఇవి కూడా ఎలాగో ఇచ్చేది లేదు కాబట్టి చంద్రబాబు ఏదేదో చెప్తారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం. నా పాలనకు మీరంతా బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్ల సేవలకు గర్విస్తూ సెల్యూట్ చేస్తున్నా. ఇవాల్టి నుంచి వారంపాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమం. పేదవాళ్లకు మంచి

- 2లో

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహ వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్





**కర్నూలు,కలంకౌంటర్ :** కింగ్స్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వరుడు పవన్ కళ్యాణ్ రెడ్డి, వధువు కీర్తన రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ముఖ్యమంత్రి.

## రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి,అనిల్ కుమార్ యాదవ్..



**హైదరాబాద్,కలంకౌంటర్ :** అసెంబ్లీ రిటర్నిగ్స్ అధికారికి నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్.. మూడు సెట్లుగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు.. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షీ, తుమ్మల, పొంగులేటి, శ్రీధర్

## ఏపీ లో ఇంటర్ హాల్ టిక్కెట్లు ఫిబ్రవరి 21న విడుదల

**విజయవాడ,కలంకౌంటర్ :** ఫిబ్రవరి 21న ఏపీ ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల చేస్తున్నట్లు ఏపీ విద్యాశాఖ అధికారులు వివరించారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు మార్చి 1 నుంచి మార్చి 19 వరకునిర్వహించనున్నారు. అదే విధంగా మార్చి 2 నుంచి మార్చి 20 వరకు ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఈ పరీక్షలు జరుగనున్నాయి.

## త్వరలో కార్పొరేషన్ డైరెక్టర్లు జాబితా ప్రకటన

**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ లు జాబితా త్వరలో ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే పార్టీ కోసం కష్టపడిన వారి జాబితా ముఖ్యమంత్రి వద్దకు చేరింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేటి వరకు కార్పొరేషన్ చైర్మన్ పదవి మాత్రమే భర్తీ చేసింది. డైరెక్టర్ పదవులు ఖాళీగానే వున్నాయి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాబోతుండటంతో డైరెక్టర్ పదవులు ఎంపిక పూర్తి చేశారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. దీనికి సంబంధించి కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ కు సిఫార్సులు వెలువెత్తాయి. ఆశవహులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఈ రెండు నెలలయినా పదవి ఉంటే పార్టీలో, సమాజంలో గౌరవం ఉంటుందని, పార్టీ కి కష్టపడ్డ ఫలితం గా దక్కిన బహుమానంగా భావిస్తామని అంటున్నారు. 12 మంది డైరెక్టర్ లను ప్రకటించే ఛాన్స్ ఉంది. అన్ని కార్పొరేషన్ ల డైరెక్టర్ లను ప్రభుత్వం నియమించినా ఆర్యవైశ్య కార్పొరేషన్ కి మాత్రమే డైరెక్టర్ లను ప్రకటించకపోవడం కష్ట పడ్డ వారిలో అసంతృప్తి ఉంది. క్యాబినెట్ లో ఆర్యవైశ్య మంత్రి లేరు. ఎం ఎల్ సి ఒక్కరూ లేరు. ఆర్యవైశ్య సామాజిక వర్గం పట్ల పదవులు పంపిణీ లో వైసీపీ ప్రభుత్వం వివక్ష చూపుతోందన్న అభిప్రాయం ఉంది.. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ లు జాబితా విడుదల చేస్తే కొంత ఊరట కలుగుతుందేమో!

## దొంగ ఓట్లతో గెలవాలని వైకాపా యత్నం: నారా లోకేశ్




**రాజాం,కలంకౌంటర్ :** దొంగ ఓట్లతో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని వైకాపా చూస్తోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. స్వయంగా సీఎం సలహాదారే దొంగ ఓట్లు వేసేందుకు సిద్ధమైన పరిస్థితి నెలకొంద న్నారు.. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన 'శంఖారావం' బహిరంగలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు.. "ఉద్యమాల పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర. ఎన్ని కేసులు పెట్టినా భయపడని కార్యకర్తలకు నా వందనం. తిరుపతి ఉప ఎన్నికలో వైకాపా గెలుపునకు కారణం దొంగ ఓట్లే. వాటిని నమోదు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని ఆనాడే చెప్పా. ఏకంగా డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు సస్పెండ్ అయ్యారు. రేపో మాపో విచారణ నివేదిక బయటకొస్తుంది.. వారంతా ఇక జైలుకే. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికైనా శిక్ష తప్పదు" అని లోకేశ్ హెచ్చరించారు..

## పోలీస్ అధికారులను అభినందించిన డిజిపి




**అమరావతి,కలంకౌంటర్ :** విశాఖపట్నం లో జనవరి 18 నుండి 30 వరకు జరిగిన 14వ అఖిల భారత పోలీసు కమాండో పోటీలను విజయవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించారు. దేశంలో ఇప్పటి వరకు, వివిధ రాష్ట్రాలలో మొత్తం 13 అఖిల భారత పోలీసు కమాండో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల ద్వారా సామర్థ్యం, విశ్వాస స్థాయిలు, శారీరక, మానసిక ప్రమాణాలు, జట్టుకృషి మొదలైవి పెంపొందించబడతాయి. ప్రతిష్టాత్మకమైన 14వ (అఖిల భారత పోలీసు కమాండో పోటీల) AIPCC- 2023-24ను ఆంధ్ర ప్రదేశ్ పోలీసు శాఖ తరుపున జనవరి 18నుండి జనవరి 30 వరకు విశాఖపట్నం లోని గ్రేహౌండ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం లో అఖిల భారత పోలీసు క్రీడా కంట్రోల్ బోర్డ్, న్యూ ఢిల్లీ వారి చే నియమించబడిన న్యాయ నిర్ణేతల బృందం, వివిధ రాష్ట్ర పోలీసు మరియు సాయుధ బలగాలు (పరామిలిటరీ) పర్యవేక్షణ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వివిధ ట్రోఫీలు, బెస్ట్ స్టేట్ పోలీస్ కమాండో టీం, రణ-నీతి, చక్రవ్యూహ-1 రూరల్ & చక్రవ్యూహ-2 అర్బన్, బ్లాక్ హాక్ ఫైరింగ్, చీతా రన్, బెస్ట్ టీం ఇన్ కాన్ఫిడెన్స్ కోర్సు, కమాండో కంపిటషన్ హార్డ్ లైనర్ (బ్రోంజ్), కమాండో కంపిటషన్ రన్నర్-అప్ (సిల్వర్), కమాండో కంపిటషన్ విన్నర్ (గోల్డ్) వంటి మొత్తం 10 ట్రోఫీల కోసం 300 మంది తో కూడిన వివిధ రాష్ట్రాలు, కేంద్ర దళాలకు చెందిన 23 జట్లు పోటీ పడి తమ అత్యున్నత నైపుణ్యాలను ప్రదర్శించాయి. ఏపి గ్రేహౌండ్స్ జట్టు 10 ట్రోఫీలలో 05 ట్రోఫీలు, బెస్ట్ స్టేట్ పోలీస్ కమాండో టీం (జయలలిత, Ex-CM of TN ట్రోఫీ ), చక్రవ్యూహం 1 రూరల్, బెస్ట్ బ్లాక్ హాక్ ఫైరింగ్, టీం ఇన్ కాన్ఫిడెన్స్ కోర్సు గెలుచుకోవటం జరిగింది, తద్వారా, గ్రేహౌండ్స్ జట్టు ఓవర్‌ఆల్ విజేత గా నిలవడం తో కొమండో పోటీలలో స్వర్ణం సాధించి మొదటి స్థానం లో నిలిచింది. రన్-నీతి ట్రోఫీ బిఎస్ఎఫ్ కు, చక్రవ్యూహం 2 అర్బన్ మహారాష్ట్ర టీం, చీతా రన్ ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ శ్రీ బిజేంద్ర, కమాండో కంపిటషన్ హార్డ్ లైనర్ (బ్రోంజ్)/మూడవ స్థానం రాజస్తాన్, కమాండో కంపిటషన్ రన్నర్-అప్ (సిల్వర్)/రెండవ స్థానం లో మహారాష్ట్ర విజేతలుగా నిలిచారు. అఖిల భారత పోలీసు కమాండో పోటీల్లో అగ్రస్థానం లో నిలిచిన ఆంధ్ర ప్రదేశ్ పోలీసు కమాండో టీంలను పోలీసు ప్రధాన కార్యాలయం లో డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించారు .ఈ కార్యక్రమంలో గ్రేహౌండ్స్ చీఫ్ ఆర్ కే .మీనా, , ఏ డి జీ పి,ఓ పి ఎస్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వారి ఆధ్వర్యంలో జరిగాయి.

## ఈ ఆస్తి పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రానిదే..

- తిరుపతి టూ ఢిల్లీ
- అయిదు దశాబ్దాలు పైగా పోరాటం
- సుప్రీం కోర్టు తుది తీర్పు



**తిరుపతి,కలంకౌంటర్ :** దాదాపు అయిదు దశాబ్దాలుగా పైగా న్యాయస్థానాల్లో నడుస్తున్న వివాదం సుప్రీం కోర్టు లో నేటికీ ఫుల్ స్టాప్ పడింది. వివరాల్లోకి వెళితే తిరుపతి నగరంలో పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం ఆస్తి షుమారు 41 ఎకరాలు ఎం ఆర్ పల్లి సర్కిల్ దగ్గర ఉంది. ఈ ధర్మ సత్రానికి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అనుబంధ సంస్థ గా ఉంది. ఈ ఆస్తి తమదే అంటూ కొందరు న్యాయస్థానాన్ని అశ్రయించారు. అయిదు దశాబ్దాలు నుంచి స్థానిక, జిల్లా, హై కోర్టు, తర్వాత సుప్రీం కోర్టు వరకు వెళ్ళింది. ఎట్టకేలకు ఈ ఆస్తి పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రానిదే అంటూ సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. ఈ విజయం కోసం గత పాలక వర్గాలు, ఆర్యవైశ్య సంఘాలు, ఎందరో ఆర్యవైశ్య పోరాట యోధులు తో పాటు ప్రస్తుతం దేవస్థానం అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ శెట్టి, కొండూరు మహేష్, దీంటకుర్తి నరసింహులు, శిరీషా మంజునాథ్ కృషి చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ శెట్టి కలం కౌంటర్ ప్రతినిధితో ఢిల్లీ నుంచి మాట్లాడుతూ వాసవి అమ్మ వారి ఆశీస్సులు తో వివాదంలో సానుకూలంగా తీర్పు వచ్చిందని, దీనికోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పు ఆర్యవైశ్యులు విజయంగా భావిస్తూ, చాలా ఆనందంగా ఉందన్నారు.

**విజయం వెనుక ఎందరో కృషి, త్యాగాలు..** ఈ విజయం వెనుక ఆర్యవైశ్య సంఘాలు, దేవస్థానం గత పాలకవర్గాలు, ఆర్యవైశ్యులు కృషి, త్యాగం వెలకట్టలేనివి. ఎన్నో భాధలు, అవమానాలు, పోరాటాలు, దౌర్జన్యాలు, ఆర్థికంగా నలిగిపోయి రోడ్డున పడ్డవారు, జీవితాలు ఫణంగా పెట్టినవారు... ఇలా ఎన్నో రకాల త్యాగాలు ఫలితం. విజయం కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించాల్సిందే

## భక్తులను ఎంతగానో అలరించిన కూచిపూడి నృత్యం..



**మోపిదేవి,కలంకౌంటర్ :**మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అభినయ నాట్య అకాడమీ కూచిపూడి వారు మాస్టర్ కె వెంకట జ్యోతి ఆధ్వర్యంలో గుడివాడకు చెందిన చిన్నారులు కూచిపూడి నాట్యం చేశారు. సుమారు 15 మంది చిన్నారులు వేసిన కూచిపూడి నాట్యాన్ని దేవస్థానానికి వచ్చిన భక్తులు తిలకించారు. చిన్నారులకు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, పార్వతి దంపతులు మరియు బుద్ధ సతీష్ శర్మ,శ్రీవల్లి దంపతులు బహుమతులు అందజేశారు.

## ఉయ్యాల బహుకరణ



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామంలో విచ్చేసినటువంటి కోదండ రామాలయం కు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారులు యర్రంశెట్టి శ్రీనివాసరావు ఉయ్యాల బహుకరణ

## శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కోన దంపతులు



**బాపట్ల,కలంకౌంటర్ :** శ్రీ గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో శివాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు మరియు దేవస్థానం చైర్మన్ కొళ్ళపూడి శివరామ ప్రసాద్, ఈవో డి వెంకటేశ్వర్లు, సుబ్బారావు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో కోనా





**ప. గో. జిల్లా,కలంకౌంటర్ :** నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు. అనంతరం కోనా ను ఘనంగా సన్మానించారు.

# ఇన్నాళ్లు గుడ్డి గుర్రానికి పళ్లు తోమారా?

● మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా? ● సీఎం జగన్ మోహన్ రెడ్డి పై షర్మిల ఫైర్ ● ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదు ● రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చేశారు ● మూడు రాజధానుల పేరుతో జగనన్న మూడు ముక్కలాట ఆడారు



**అమరావతి,కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి మండిపడ్డారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో రెండేళ్లు కావాలని అడుగుతున్నారని ఆమె మండిపడ్డారు. ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా? అని ప్రశ్నించారు. మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా? అని నిలదీశారు. ప్రజలు మీకు ఐదేళ్లు అధికారాన్ని అందిస్తే విభజన హామీల్లో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని, ప్రత్యేక ప్యాకేజీలు లేవని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని, కనీసం జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులకు కూడా దిక్కులేదని షర్మిల అన్నారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేదని, ఉన్నవి కూడా ఉంటాయో, లేదో కూడా తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను వైసీపీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని షర్మిల విమర్శించారు. విభజన హామీలపై ఏనాడూ నోరు విప్పలేదని దుయ్యబట్టారు. ఏపీ రాజధాని ఏదని అడిగితే పదేళ్ల తర్వాత కూడా హైదరాబాద్ వైపే చూపించే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి పేరుతో చంద్రబాబు త్రీడీ గ్రాఫిక్స్ చూపిస్తే మూడు రాజధానులంటూ జగనన్న మూడు ముక్కలాట ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకో వేషం, పూటకో మాట మాట్లాడే వైసీపీ నేతల వైఫల్యాలను కప్పిపుచ్చుకునే కుట్రలో భాగంగానే ఉమ్మడి రాజధాని అంశాన్ని తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఓటమి ఖాయమని తేలిపోయిందని,. అందుకే ప్రజలను తికమక పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర రాజధానిపై, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

## శ్రీ షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు అప్పనంగా ఆస్తులు కట్టబెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం - ఎంపీ బాలశౌరి



**గుంటూరు,కలంకౌంటర్ :** విద్యుత్తు ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల నడ్డివిరుస్తోందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆరోపించారు. మరోవైపు శ్రీ సాయి షిరిడీ ఎలక్ట్రికల్స్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇండోసోల్ సోలార్ ప్రయివేట్ లిమిటెడ్ అనే కంపెనీకి రాయితీపై విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు రూ.23వేల కోట్ల భారం పడుతోందని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఇప్పటికే పేదలు వినియోగించుకునే విద్యుత్తు ఛార్జీలను 7 సార్లు ఈ ప్రభుత్వం పెంచిందని ఈనేపథ్యంలో బడాబాబులు నడిపే కంపెనీలకు రాయితీపై విద్యుత్తును ఎందుకు సరఫరా చేస్తుందో తెలియజేయాలని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం కేవలం డిస్కమ్‌లను నష్టాల నుంచి రక్షించాలన్న పేరుతో నెలకోసారి విద్యుత్తు ధరలను పెంచుతోందని, మరి బడాబాడులు నడిపే కంపెనీలకు విద్యుత్తు రాయితీలు ఇచ్చి పేదల ముక్కుపిండి విద్యుత్తు బిల్లులు ఎందుకు వసూలు చేస్తుందో సమాధానం చెప్పాలని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనను ఎంపీ కార్యాలయం నుంచి విడుదల చేశారు.

**ఇండోసోల్ సోలార్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ పుట్టుకే అవినీతి మయం..** శ్రీ సాయి షిరిడీ సంస్థకు చెందిన ఇండోసోల్ సోలార్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ మొత్తం పెట్టుబడి రూ.లక్ష మాత్రమే.. కానీ ఈ కంపెనీకి ఇస్తున్న విద్యుత్తు రాయితీ విలువ మాత్రం రూ.23వేల కోట్లు అని ఎంపీ బాలశౌరి తెలిపారు. అంతేకాకుండా ఇండోసోల్ సోలార్ కంపెనీని 2022లోనే స్థాపించారని మరి ఇలాంటి కంపెనీకి అన్ని రూ.వేల కోట్లు విలువ చేసే విద్యుత్తును రాయితీపై అందజేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఏముందని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. మూలధనం రూ.లక్షతో ఉన్న కంపెనీకి ప్రభుత్వం ఇన్నిన్ని సదుపాయాలు కల్పిస్తోంది అంటే ఈ కంపెనీ పుట్టుకే అవినీతి మయం అని చెప్పవచ్చని ఎంపీ పేర్కొన్నారు. దేశంలోనే ఇండోసోల్ సోలార్ అనే కంపెనీ పేరుతో అతిపెద్ద స్కాం జరుగుతోందని ఎంపీ స్పష్టం చేశారు. రాయితీతో ఇలాంటి అవినీతి కంపెనీలకు విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఏటా విద్యుత్ ధరలు పెరుగుతున్నాయని ఈ భారం పేదలపై పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ బకాయిలు విడుదల చేయకపోవటం వంటి కారణాలతో విద్యుత్తు పంపిణీ చేసే డిస్కంలు నష్టాల్లోకి వెళ్తున్నాయని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. దీంతో ఏటా విద్యుత్ పంపిణీ సంస్థలు యూనిట్ ధరను పెంచాలంటూ ఏపీ ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపుతుండగా.. గత్యంతర లేక ప్రభుత్వం వాటిని ఆమోదించి యూనిట్ ఛార్జీలను నెలకోసారి పెంచుతోందని, పెరిగిన యూనిట్ ఛార్జీల భారం పరోక్షంగా వినియోగదారులపై పడుతోందని ఎంపీ బాలశౌరి ఆందోళన వ్యక్తం చేశారు.

**సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారీకి 11 క్వార్ట్జ్ గనులు కట్టబెట్టడం ఎందుకు?**

ఇండోసోల్ సోలార్ కంపెనీ సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారు చేసే ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఈ కంపెనీ సోలార్ ప్యానల్స్ తయారు చేస్తోంది అన్న వంకతో ప్రకాశం జిల్లాలో ఉన్న ఖరీదైన 11 క్వార్ట్జ్ గనులను నిబంధనలను అతిక్రమించి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టడం దారుణమని ఎంపీ మండిపడ్డారు. అదేవిధంగా ఈ కంపెనీకి రామాయపట్నంలో ఇప్పటికే దాదాపు 5000 ఎకరాలు కేటాయించడం, దీంతోపాటు మరో 3000 ఎకరాల భూమిని తక్కువ ధరలకు ఇండోసోల్ కంపెనీకి ప్రభుత్వం ధారాదత్తం చేసిందని ఎంపీ ఆరోపించారు. కేవలం లక్ష రూపాయల మూలధనం ఉన్న కంపెనీకి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సొమ్మును అప్పనంగా కట్టబెడుతుందంటే... ఏ స్థాయిలో ఆ కంపెనీ అక్రమాలు సాగుతున్నాయో అందరూ గమనించాల్సిన అవసరం ఉందన్నారు.

**నా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అనడం ఉత్తుత్తి మాటలేనా..** సీఎం జగన్ ఏ సభలో చూసినా నా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ.. ఆయా వర్గాలను నిలువునా మోసం చేస్తున్నారని ఎంపీ బాలశౌరి విమర్శించారు. గతంలో చిన్న తరహా కంపెనీలు పెట్టుకుని వ్యాపారాలు చేసుకునే వారికి రాయితీపై విద్యుత్తు అందించేవారని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విధానం రద్దు చేశారని ఎంపీ బాలశౌరి తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి ఇవ్వని విద్యుత్తు రాయితీలు, అదే బడాబాబుల పేరుతో నడిపే ఇండోసోల్ వంటి కంపెనీలకు ఇవ్వడం ఆయా వర్గాలను మోసం చేయడం కాదా అని ఎంపీ ప్రశ్నించారు. తమది పేదల ప్రభుత్వం అని చెప్పుకునే సీఎం జగన్ ఇలాంటి పెత్తందారుల కోసం ప్రకృతి వనరులు కట్టబెట్టడం సరికాదని సూచించారు. చిన్న తరహా పరిశ్రమలకు బీసీ, ఎస్సీలకు ఇవ్వని విద్యుత్తు రాయితీ.. బడాబాబులు నడిపే కంపెనీలకు ఇవ్వడం ఎందుకని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలు, ఎస్సీలు నడిపే పరిశ్రమలకు విద్యుత్తు రాయితీ ఎందుకు ఇవ్వరు? ఆ సామాజిక వర్గాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదా అని ఎంపీ ప్రశ్నించారు.

## తూర్పు సత్రం అభివృద్ధికి అందరూ సహకరించండి.. ఈవో వెంకటేశ్వర్లు



**బాపట్ల,కలంకౌంటర్ :** తూర్పు సత్రంలో ఈవో డి. వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం నందు అపకర్మల షెడ్డు శిథిలావస్థకు వచ్చి ఉన్నది. దాని దృష్ట్యా నూతనంగా సత్రమునకు వాయువు నందు పురాణ కాలక్షేప మండపం మరియు 10 వసతి గదులకు ఈనెల 18వ తేదీ అనగా ఆదివారం ఉదయం 10:42 నిమిషాలకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది. దీనికి స్థానిక శాసనసభ్యులు కోన రఘుపతి సహకారంతో, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గొల్లపూడి వారి ద్వారా కోటి రూపాయలు ఫండ్, దానికి మ్యాచింగ్ గ్రాంట్ కింద దాతల సహాయ సహకారాలతో 25 లక్షల రూపాయలు స్వీకరించవలసి ఉన్నది అని పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చాపల సుబ్రహ్మణ్యం మరియు ఈవో డి.వెంకటేశ్వర్లు తెలిపినారు.

## త్వరలో టీడీపీ గూటికి లావు శ్రీకృష్ణదేవరాయలు!

**విజయవాడ, కలంకౌంటర్ :** ఇటీవలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు త్వరలో తెలుగు దేశం పార్టీలో చేరడం దాదాపు ఖరారైంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో గురువారం సాయంత్రం ఆయన భేటీ అయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. టీడీపీలో చేరికపై శ్రీకృష్ణదేవరాయలు చర్చించినట్టు తెలుస్తోంది. కాగా నరసరావుపేట లోక్‌సభ నుంచి ఈసారి మరో అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ అధిష్ఠానం యోచిస్తోంది. లావు శ్రీకృష్ణదేరాయలను పక్కన పెట్టాలని నిర్ణయించింది. దీంతో ఇటీవలే వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే.



పట్టణంలోని సూర్యలంక రోడ్డు లో శ్రీ మిత్ర ఫ్యూయల్ స్టేషన్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమము లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

-బాపట్ల కలం కౌంటర్:



పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవస్థానం శివాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు..

-బాపట్ల,కలంకౌంటర్ :



బాపట్ల సూర్యలంక బీచ్ రోడ్డు లో శ్రీ మిత్ర ఫీలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు..

-బాపట్ల,కలంకౌంటర్ :

# సేవ చేసే సంస్థలకు సహకరించాలి






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సహాయ సేవా క్యాంటీన్ లో అందిస్తున్న సేవలు ఎనలేనివి, సామాజిక బాధ్యత లో భాగంగా సహాయ ఫౌండేషన్ కు సహకరించాలని, ఎల్ ఐ సి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా. జీ సుధాకర్ బాబు,రీజినల్ మేనేజర్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా).వడాలి వెంకట ఫణి రామ్ కుమార్ అన్నారు. సహాయ ఫౌండేషన్ న్యాయ విభాగం ఛైర్మన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ నిస్వార్థమైన సేవలు అందిస్తూ సహాయ ఫౌండేషన్ సేవా క్యాంటీన్ మదర్ థెరిస్సా జయంతి (ఆగస్టు -26) న ప్రారంభించి 6 నెలలుగా విశిష్ట సేవలు అందిస్తూ స్వచ్ఛంధ సేవా సంస్థలలో అగ్ర భాగమున నిలిచినది అన్నారు. ఎంతో ఉదార స్వభావంతో తన తాత పల్లపోతు సుబ్బారావు పేరు మీద ఉన్న సత్రం ను సహాయ ఫౌండేషన్ సేవా క్యాంటీన్ నిర్వహణకు పూర్తిగా ఉచితముగా అందించిన పల్లపోతు కృష్ణ ని,షెడ్డు నిర్మాణం కి సహకరించిన అడపాల శ్రీనివాస రావు - వాణి ,గరికిపాటి నరసింహారావు - సీతా దేవి సేవల్ని కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్.ఐ.సి సీనియర్ డివిజనల్ మేనేజర్ జీ సుధాకర్ బాబు, విశిష్ట అతిథిగా విచ్చేసిన వి. వి ఫణి రామ్ కుమార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్) మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షులు .ఉస్మాన్ బాషా, రోటరీ క్లబ్ సెక్రటరీ అనుపమ, కాల్ ఫర్ బ్లడ్ నిర్వాహకులు వెంకన్న బాబు,




మైనారిటీ నాయకులు బాషు, మహిళ విభాగం అధ్యక్ష,కార్యదర్శిలు కోన వెంకటేశ్వరమ్మ, నూర్జహాన్, . లక్ష్మీ కాంతం, కొండవీటి సుధారాణి, మీడియా విభాగం కాగిత సాంబశివరావు, మట్టా రాధ కృష్ణ మూర్తి,శ్రవణం శివ, కత్తి చెంచయ్య,ఖాజా, మౌలాలి,అనిల్, బడుగు ఉమ,అల్లాడ శ్యామల,సూదబత్తుల లక్ష్మీ, విన్నకోట సంధ్య, తుమ్మ కామేశ్వరి, వేమూరి శ్రీదేవి, . నాగ ఉమ దేవి, కునపరెడ్డి లక్ష్మీ, . కృష్ణకుమారి, కాసాని కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు

# ఓట్లలో అవకతవకలకు పాల్పడుతున్నారు

- టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి





**శ్రీ సత్యసాయి జిల్లా,కలంకౌంటర్ :** వైసీపీ నేతలు భారీగా ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారం “నిజం గెలవాలి” యాత్ర సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మడకశిర సెంటర్‌లో సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలతో ముచ్చటించారు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త జి. ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ముత్తప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 3లక్షలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల జాబితాలో అవకతవకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానుల ఓట్లను వైసీపీ నేతలు తొలగిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే మన ఆయుధమని చెప్పారు. ఈ ఐదేళ్లలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, కనీసం మౌలిక వసతులు కూడా అందడం లేదని అన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని నారా భువనేశ్వరి అన్నారు.

# మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ని గెలిపించుకోవాలి.. ఉప్పాల రాము

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** వైఎస్ఆర్సిపి అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం వైఎస్ఆర్సిపి నేత పెడన నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ఉప్పల రాము బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఉదయం నుండి రాత్రి వరకు ఉప్పల రాము, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పల హారిక ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ,ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుంటూ, వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ ప్రజలతో మమేకమవుతూ పర్యటించారు.వీరు పార్టీ శ్రేణులతో ఇంటింటిని సందర్శిస్తు రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకోవాలని అందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలో వైసీపీ అభ్యర్థి ఉప్పల రాము, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పల హారిక లకు అడుగడుగునా ప్రజలు



బ్రహ్మానాథం పట్టారు. ఈ కార్యక్రమాలలో కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పాల హారికతోపాటు,వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# మచిలీపట్నాన్ని యోగ భూమిగా రూపొందిద్దాం..

- శుక్రవారం 1300 మంది విద్యార్థులతో సూర్య నమస్కారాలు..





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మచిలీపట్నాన్ని రూపొందించేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ యోగసభ గురువులు బాబు అన్నారు .హిందూ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం సూర్య నమస్కారాలు రైల్ రన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో శుక్రవారం నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలిపారు .నగరంలోని శిక్షణ పొందిన విద్యార్థులు ఈ మెగా ఈవెంట్ లో పాల్గొన్నారు .జిల్లా రెవెన్యూ అధికారి నగర మేయర్ నగర మేయర్ ఈ సూర్య నమస్కారాల ప్రదర్శనను ప్రారంభిస్తారు .అన్నారు .మచిలీపట్నంలో నీ ప్రజలను యోగ సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ యువతి యువకులకు యోగ విద్య నేర్పి చెందుకు దుకు గాను ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో శిక్షణ పొందిన వారు ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పేరులు నమోదుచేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తిరుమల దేవస్థానం భాగస్వామ్యం అవుతుందన్నారు .ఈ సమావేశంలో యోగా గురువులు మగ్గాల చెంతయ్య, రమేష్ బాబు,ఆర్.డి.ప్రసాద్,అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమికి సర్వం సిద్ధం

**తిరుమల,కలంకౌంటర్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 16న శుక్రవారం రథసప్తమి పర్వదినం నిర్వహణకు సర్వం సిద్ధమైంది. శ్రీవారి ఆలయంతోపాటు అన్నప్రసాదం, నిఘా మరియు భద్రత, ఇంజినీరింగ్, ఉద్యానవన తదితర విభాగాలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. సప్త వాహనాలపై స్వామివారి వైభవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయనుండడంతో అందుకు తగ్గట్టు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున కైంకర్యాలు పూర్తయిన తరువాత ఉదయం 4.30 గంటలకు శ్రీమలయప్ప స్వామివారు ఆలయం నుండి వాహనమండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ విశేష సమర్పణ చేపడతారు.సూర్యప్రభ వాహనం ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు, చిన్నశేషవాహనం ఉదయం 9 నుండి 10 గంటల వరకు, గరుడ వాహనం ఉదయం 11 నుండి 12 గంటల వరకు, హనుమంత వాహనం మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు, చక్రస్నానం మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు, కల్పవృక్ష వాహనం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు,సర్వభూపాల వాహనం సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరక, చంద్రప్రభ వాహనం రాత్రి 8 నుండి 9 గంటల వరకు శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది.

# మీ కుటుంబానికి మంచి జరిగితేనే మళ్లీ ఆశీర్వదించండన్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి : హెూంమంత్రి తానేటి వనిత



**గోపాలపురం,కలంకౌంటర్ :** జగనన్న ప్రభుత్వ పాలనలో మీకు గానీ, మీ కుటుంబంలో గానీ ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం గోపాలపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని హుకుం పేట, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల తో సమావేశాలను హెూంమంత్రి అధ్యక్షత నిర్వహించడంతో పాటు పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హెూంమంత్రి తో పాటు రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏపీలో నిరంకుశ పాలన : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి



**నెల్లూరు,కలంకౌంటర్ :** క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. పొత్తుల విషయంలో పైస్థాయిలో నిర్ణయం ఉంటుందన్నారు. రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి పాలన రాజ్యమేలుతోందని విమర్శించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రకాల మాఫియాలు కొనసాగుతున్నాయి. ఇసుక అక్రమాలపై కోర్టు కూడా నిర్ణయం తీసుకోబోతోంది. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వం పూర్తిగా విఫమైంది. అభివృద్ధి కుంటుపడింది. కేంద్రం నుంచి నిధులు వస్తున్నా దుర్వినియోగం చేశారు. తిరుపతిలో 35వేల దొంగ ఓట్లు నమోదు చేయించారు. మద్యం, ఇసుక మైనింగ్‌పై భాజపా పోరాటం కొనసాగుతుంది. పేదలకు ఇచ్చే ఇళ్ల విషయంలోనూ మోసం చేశారు. నిర్మాణం జరిగినా లబ్ధిదారులకు తాళాలు ఇవ్వడం లేదు. పనికిరాని పట్టాలను లబ్ధిదారులు చించేస్తున్నారు. కేంద్రం బటన్ నొక్కితే రైతులకు చేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బటన్ నొక్కితే లబ్ధిదారులకు అందడం లేదు. ఈ విషయాలన్నీ గమనించి ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయాలని పురందేశ్వరి సూచించారు.

# జగన్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి : ఏఐసీసీ ఏపీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్




**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్రంలో పెద్ద స్థాయిలో అక్రమమైనింగ్ జరుగుతుందని కేంద్రమే నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని పార్లమెంట్ సభ్యులు , ఏపీసీసీ ఆంధ్ర ప్రదేశ్ బాధ్యులు మాణిక్యం ఠాగూర్ అన్నారు. గురువారం విజయవాడ లోని ఆంధ్ర రత్న భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్లు లెక్కల్లో చూపని డబ్బు అక్రమ మైనింగ్ లో చేతులు మారుతున్నాయని అన్నారు. జగన్ తప్పులు చేస్తూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వం 16 సార్లు లోక్ సభ, రాజ్యసభలో మద్దతు పలికారన్నారు. పలు కీలక బిల్లులు ఆమోదం పొందడానికి మోడీ ప్రభుత్వానికి మద్దతు పలికారని ఠాగూర్ విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోకుండా మోడీ ప్రభుత్వానికి బైండోవర్ అయ్యారని ఆరోపించారు. విశాఖలో మూడవ మండల జోన్ ప్రెసిడెంట్ల బూత్ స్థాయి సమావేశాలు మూడు రోజులుగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఆయన తో పాటు పీ.సీ.సీ. మాజీ అధ్యక్షులు సి.డబ్ల్యూ.సి. నెంబర్ గిడుగు రుద్రరాజు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోసంతో తీవ్రంగా నష్టపోయాం : యువనేత ఎదుట డీఎస్సీ అభ్యర్థుల ఆవేదన

**రాజాం,కలంకౌంటర్ :** జగన్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మోసపూరిత డీఎస్సీ వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టెట్ క్వాలిఫైడ్ అభ్యర్థులు నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో పూర్తిస్థాయి ఖాళీలతో డీఎస్సీ నిర్వహించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగన్ రెడ్డి విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్జీటీ పోస్టులు జిల్లాకు 300 కూడా లేవని.. దీనివల్ల ఒక్కో పోస్ట్ కు 400 మంది వరకు పోటీ పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ కోసం ఐదేళ్లుగా కోచింగ్ సెంటర్లకు వేలాది రూపాయలు వెచ్చించి శిక్షణ తీసుకున్నామని, ఇప్పుడు ప్రకటించిన అరకొర డీఎస్సీ వల్ల తమకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. తమ విలువైన సమయం, డబ్బు వృధా అయ్యాయని అన్నారు. వివిధ జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి కోచింగ్ తీసుకుంటే తమ గోడు పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను సావధానంగా విన్న యు-



వనేత లోకేష్ రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని, వయో పరిమితి కూడా పెంచుతామని,ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

# ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ కమిటీ ముందస్తు ఆమోదం తప్పనిసరి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

**వెలగపూడి సచివాలయం,కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనలు తప్పనిసరిగా ఎంసీఎంసీ కమిటీ ముందస్తు ఆమోదం పొందాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రసారం చేసే ప్రకటనలకు జిల్లా ఎంసీఎంసీ కమిటీ, రాష్ట్ర స్థాయిలో ప్రసారం చేయదలచిన ప్రకటనలకు రాష్ట్ర ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తెలపాల్సి ఉంటుందన్నారు. గురువారం రాజకీయ ప్రకటనల విషయంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయదలచిన తేదీకి కనీసం మూడు రోజుల ముందు సంబంధిత రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రాజకీయ ప్రకటనలపై ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంసీఎంసీ కమిటీ సభ్యులు



అడిషనల్ సీఈవో కోటేశ్వరరావు, దూర దర్శన్ కేంద్రం విజయవాడ రీజినల్ న్యూస్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ జి.కొండలరావు, పీఐబీ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ టి. హెన్రీ రాజ్, జాయింట్ సీఈఓ వెంకటేశ్వర రావు, కమిటీ కన్వీనర్, డిప్యూటీ సీఈవో మల్లిబాబు, రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com